


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 11-12-2022 సంపుటి : 04 సంచిక : 98 పేజీలు : 4 వెల : రూ 3-00


# 17 ఏళ్ల నిరీక్షణకు తెర..



అమరావతి: రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దాదాపు పదిహేడేళ్ల తరువాత ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కోతో పాటు ఏపీ తూర్పు,

## ఆ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు

మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లలోని ఉద్యోగులు ఒక సంస్థ నుంచి మరో సంస్థకు బదిలీ అయ్యే వెసులుబాటు కల్పించింది. 2005లో ఈ తరహా బదిలీలపై బ్యాన్ విధించడంతో ఇన్నాళ్లూ ఏ సంస్థ పరిధిలోని వారు ఆ సంస్థ పరిధిలోనే బదిలీ అవుతున్నారు. అంటే ఏపీఈపీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగి ఆ సంస్థ పరిధిలోని జిల్లాల్లోనే బదిలీ అవుతారు. తాజా వెసులుబాటుతో ఆ సంస్థ ఉద్యోగి ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని జిల్లాలకు బదిలీని కోరవచ్చు. ఈ బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఏపీ ట్రాన్స్‌కో హెచ్ఆర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్‌గా ఓ కమిటీని నియమిస్తూ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తాజాగా ఉత్తర్వులిచ్చారు. ఈ నెల 12లోగా సిబ్బంది తమ బదిలీ అభ్యర్థన దరఖాస్తులను హెచ్ఆర్ కమిటీకి అందించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం దరఖాస్తు ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుంది. అనంతరం ఉద్యోగుల బదిలీలు జరుగుతాయి.

# అది వారాహి కాదు.. నారాహి: మంత్రి రోజా సెటైర్లు



తిరుపతి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ వైఖరిపై రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. కత్తులు పట్టుకుని పిచ్చి పిచ్చి చేస్తున్నారంటూ పవన్‌పై మండిపడ్డారామె. నగరంలో ఆంధ్రప్రదేశ్ సమీకృత సుస్థిర పర్యాటక ప్రణాళిక అభివృద్ధి పై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా (ఐటీపీఐ) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ విభాగం, ఏపీ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో సౌత్ జోన్ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేనాని ప్రచార వాహనంపై ఆమె సెటైర్లు వేశారు."అది వారాహి కాదు నారాహి. కత్తులు పట్టుకుని పిచ్చి పిచ్చి ట్వీట్లు చేయడం రాజకీయాల్లో సరైన పద్ధతి కాదు. ఆయన ఎన్నికల ప్రచార వాహనంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాంటి కామెంట్ చేయలేదు. ఆయన అనుకూల మీడియానే హైలెట్ చేసింది. అయినా నిబంధనల ప్రకారం.. ఆర్మీ వాళ్ళు మాత్రమే పచ్చ రంగు కలర్ వాహనాన్ని వాడాలని నిబంధన ఉంద"ని ఆమె జనసేన నేతకు గుర్తు చేశారు.

# మరో రహదారి నిర్మాణానికి పచ్చజెండా.. కేంద్రమంత్రి ట్వీట్

అమరావతి: శ్రీశైలం భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలో మరో రహదారి నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రకాశం జిల్లా డోర్నాల నుంచి కుంట జంక్షన్ వరకు ఉన్న రహదారిని రెండు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. గతిశక్తి ప్రాజెక్టులో భాగంగా 30 కి.మీ. ఈ రహదారిని రెండు లైన్లు(విత్ పావ్డ్ సోల్డర్స్)గా అభివృద్ధి చేయనున్నారు. అందుకోసం కేంద్ర రవాణా, జాతీయ రహదారుల అభివృద్ధి శాఖ రూ.244.83కోట్లతో ప్రణాళికను ఆమోదించింది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శుక్రవారం ట్వీట్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు.



# ప్రజలకు ఇబ్బందులు రానివ్వొద్దు..

## తుపాను సమీక్షలో అధికారులతో సీఎం జగన్

తాడేపల్లి : మాండూస్ తుపాను రాక నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిస్థితులను అధికారులను అడిగిన తెలుసుకున్న ఆయన.. ప్రభావిత ప్రాంతాలు, భారీ వర్షసూచన ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి సూచించారు. అవసరమైన పక్షంలో



పునరావాస శిబిరాలను తెరిచి.. వారికి అన్నిరకాలుగా అండగా ఉండాలని తెలిపారు సీఎం జగన్. మాండూస్ తుపాన్ ప్రభావంతో రాయలసీమ, దక్షిణ కోస్తాతో పాటు పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.

# మాండౌస్ ప్రభావం : ఏపీలో భారీ వర్షాలు.. పొంగిపొర్లుతున్న వాగులు



చిత్తూరు: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన మాండౌస్ తుపాను తమిళనాడులోని మహాబలిపురం వద్ద తీరాన్ని దాటింది. తీరాన్ని దాటిన అనంతరం ఇది తీవ్ర వాయుగుండంగా బలహీన పడినట్టు ఐఎండీ తెలిపింది. క్రమంగా ఇది మరింతగా బలహీన పడి సాయంత్రానికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతున్నాయి. రేపు కూడా చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. తుపాను తీరం దాటినప్పటికీ రేపటి వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని అధికారులు సూచించారు. తుపాను ప్రభావంతో చిత్తూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తుపాను ప్రభావంతో తిరుపతిలో రహదారులపై వరద నీరు ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేవీబీపురం మండలం శ్రీకాళహస్తి-పిచ్చటూరు రహదారిపై వరద ప్రవహిస్తోంది. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో చెట్లు విరిగి పడ్డాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని స్వర్ణముఖి నదికి పెద్ద ఎత్తున వరద వచ్చి చేరుతోంది. బాలాయపల్లి మండలం కడగుంట వంతెనపై కైవల్య నది ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దక్కిలి మండలం లింగాసముద్రం రహదారిపై విరిగిన చెట్లను అధికారులు తొలగిస్తున్నారు. కేవీబీపురం మండలం కాలంగి రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు పది గేట్లను 9 అడుగుల మేర ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఫలితంగా కేవీబీపురం మండలం రాజులకండ్రిగ వద్ద కాజ్‌వే కొట్టుకుపోయింది.

# అయ్యప్ప భక్తులకు గుడ్‌న్యూస్..

## రాయితీపై ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ : టీఎస్ ఆర్టీసీ సంస్థ అయ్యప్ప స్వామి భక్తులకు శుభవార్త వినిపించింది. డిసెంబర్, జనవరి నెలలో అయ్యప్ప స్వామి భక్తులు పవిత్ర మాల ధారణతో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి శబరిమల వెళ్లి రావడం ఆనవాయితీగా వస్తుంది. అయ్యప్ప




స్వామి భక్తులు ప్రైవేటు సంస్థల బస్సులను ఆశ్రయించి నష్టపోకుండా, రాయితీపై ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రకటించారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లతో కూడిన బస్సుల్లో సురక్షితంగా ప్రయాణం చేయొచ్చని పేర్కొన్నారు. ఎలాంటి డిపాజిట్ లేకుండా 10 శాతం రాయితీపై సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇద్దరు గురుస్వాములు, ఇద్దరు వంట వారికి, 12 సంవత్సరాలు లోబడిన మణికంఠ స్వాములు, ఒక అటెండర్‌కు ఉచితంగా ప్రయాణం కల్పిస్తామన్నారు. శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసిన గురుస్వామికి కూడా ప్రయాణం ఉచితంగా ఇస్తామన్నారు. ఈ ప్రత్యేక బస్సులను అయ్యప్ప స్వాములు కోరుకున్న ప్రదేశం నుంచి దర్శించవలసిన పుణ్యక్షేత్రాల వరకు నడుపబడును. టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు సీట్ రిజర్వేషన్ కొరకు, శబరిమల యాత్రకు కావలసిన ఆర్టీసీ బస్ అద్దె బుకింగ్‌ల కొరకు సంప్రదించాలని సూచించారు. సలహాలకు, సూచనలకు, ఫిర్యాదుల కొరకు ఒకాల్ సెంటర్ 040 23450033, 69440000 సంప్రదించగలరు.

# జగన్ సైకో.. రాష్ట్రంలో సైకో పాలన సాగుతోంది

## సంక్షేమం పేరిట దోపిడీ జరుగుతోంది

## తీవ్రస్థాయి లో విరుచుక పడ్డ చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ సీఎం జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ను సైకోతో పోల్చారు. రాష్ట్రంలో సైకో పాలన సాగుతోందని దుయ్యబట్టారు. "ఈ సైకో జగన్ను తరిమి కొట్టే టైం వచ్చింది" అని పిలుపునిచ్చారు. సంక్షేమం పేరిట దోపిడీ జరుగుతోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో ఇసుకను ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు ట్రాక్టర్ ఇసుకను 6 వేల రూపాయలకు కొనాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసమే అమరావతిని ప్రారంభించానని చంద్రబాబు చెప్పారు. అమరావతి బిల్లుకు జగన్ కూడా మద్దతు తెలిపారని అన్నారు. ఇప్పుడు మూడు రాజధానులంటున్నారని విమర్శించారు. తెలంగాణలోని 7 మండలాలు ఏపీలో కలపాలని పట్టుబడి సాధించిన విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు... ఆ మండలాలు కలవకపోతే పోలవరం ప్రాజెక్టు లేదన్నారు. పోలవరం పనులు 72 శాతం పూర్తి చేశామని సైకో ముఖ్యమంత్రి రివర్స్ టెండరింగ్ అని పనులు ఆపేసారని దుయ్యబట్టారు. పోలవరం అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైసీపీ వచ్చాక రెండు కళ్లు పొడిచేసిందని దుయ్యబట్టారు. ఐదేళ్లలో రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని చెప్పారు. మరో రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. కానీ కంపెనీలను బెదిరించి తరిమేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడేళ్లల్లో రూ 5.50 లక్షల కోట్ల అప్పు చేశారని అన్నారు. సైకో పాలనకు జనమే చరమగీతం పడాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పోలవరం పూర్తి చేసి ఉంటే రైతులు ఇప్పుడు తుపానులకు భయపడాల్సిన పని ఉండేది కాదని చంద్రబాబు అన్నారు. బాపట్లలో

# ఏపీలో ఉపాధ్యాయుల బదిలీలకు మార్గదర్శకాలు జారీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల నియామకం కోసం బదిలీల ప్రక్రియ చేపట్టనుంది. 3-10 తరగతులకు 7,928 సబ్జెక్టు టీచర్లు అదనంగా అవసరమని విద్యాశాఖ అంచనా వేస్తోంది. ఇందుకోసం హెడ్‌మాస్టర్ గ్రేడ్-2 సహా టీజీటీల బదిలీల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. మరోవైపు బదిలీల ప్రక్రియ కారణంగా 2022-23 విద్యా సంవత్సరం ఒడిదొడుకులకు లోనుకాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖను ఆదేశించింది. డిసెంబరు 12 నుంచి జనవరి 12వ తేదీ వరకూ నెలరోజుల పాటు ఈ బదిలీల ప్రక్రియ చేపట్టనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. జెడ్పీ, ఎంపీపీ పాఠశాలల్లోని గ్రేడ్-2 హెడ్ మాస్టర్‌ల సర్వీసు కనీసం 5ఏళ్లు ఉండాలని ప్రభుత్వం నిబంధనల్లో పేర్కొంది. ఉపాధ్యాయుల బదిలీలకు సర్వీసుతో సంబంధం లేదని ప్రభుత్వం వెల్లడించింది. బదిలీల ప్రక్రియను ఆన్‌లైన్ దరఖాస్తు, వెబ్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహిస్తామని స్పష్టం చేసింది.

# సంపాదకీయం

ఆదివారం 11-12-2022

## టీమిండియాకు ఏమైంది....

గాయాల బెడద..... ప్రస్తుతం టీమిండియాను ఆట పరంగానే కాక వేధిస్తున్న మరో సమస్య గాయాలు. అవును జట్టులో చాలామంది ఆటగాళ్లు తరచుగా గాయపడుతున్నారు. ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలు పక్కన పెడితే ఈ గాయాలు జట్టు ఆటతీరును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. అలానే విజయావకాశాలను దెబ్బతీస్తున్నాయి. బంగ్లాదేశ్ తో జరిగిన రెండో వన్డేనే తీసుకుంటే ఈ ఒక్క మ్యాచులోనే ఇద్దరు కీలక ఆటగాళ్లు గాయపడ్డారు. కెప్టెన్ రోహిత్ శర్మకు ఎడమ చేతి వేలికి గాయమైతే... ఫాస్ట్ బౌలర్ దీపక్ చాహర్ వెన్ను గాయంతో బాధపడ్డాడు. బ్యాటింగ్ లో రోహిత్ ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. అలానే సీనియర్లు లేని ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో బాగా రాణిస్తున్న దీపక్ కూడా అంతే ముఖ్యం. అయితే ఆ మ్యాచులో వీరిరువురూ గాయపడ్డారు. ఈ మ్యాచులో చాహర్ 3 ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చాడు. కొత్త బంతితో ప్రభావవంతంగా కనిపించాడు. అయితే తర్వాత తను గాయంతో మైదానాన్ని వీడటంతో ఉన్న ఐదుగురు బౌలర్లతోనే బౌలింగ్ కోటా పూర్తి చేయాల్సి వచ్చింది. 69 పరుగులకు 6 వికెట్లు కోల్పోయిన బంగ్లా చివరకు 271 పరుగులు చేసింది. దీపక్ చాహర్ ఉండుంటే ఆ స్కోరు చేయగలిగేది కాదు అని చెప్పలేం కానీ.. కెప్టెన్ కు మరో బౌలింగ్ ఆప్షన్ ఉండుండేది. ఫాంలో ఉన్న చాహర్ బంగ్లా బ్యాటర్లను నిలువరించేవాడేమో. కానీ అలా జరగలేదు. ఇక భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా తడబడింది. రోహిత్ గాయపడటంతో ఓపెనింగ్ కు వచ్చిన కోహ్లీ ఆకట్టుకోలేకపోయాడు. చివర్లో రోహిత్ ఆడినా అప్పటికే మ్యాచ్ చేజారిపోయింది. అయినా చేతివేలి గాయంతోనే రోహిత్ విజయం కోసం పోరాడాడు. ఒకవేళ రోహిత్ కు గాయం కాకుండా ఉండుంటే గెలుపు సాధ్యమయ్యేదేమో. కాబట్టి, బంగ్లాతో రెండో వన్డేలో భారత్ ఓటమిలో గాయాలకు పాత్ర ఉంది.టీమిండియాకు గాయాలు కొత్త కాదు. ప్రతి సిరీస్ లోనూ ఎవరో ఒకరు గాయపడుతూనే ఉన్నారు. పని భారం అని చెప్పి ఈ మధ్య కీలక ఆటగాళ్లకు విశ్రాంతినిస్తున్నారు. ఒక్కో సిరీస్ కు ఒక్కో జట్టును బరిలోకి దించుతున్నారు. అయినప్పటికీ ఆటగాళ్లు గాయాలపాలవుతూనే ఉన్నారు. ఆసియా కప్ నుంచి ఇది మరీ ఎక్కువగా కనపడుతోంది. భారత జట్టు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఆ టోర్నీలో గాయపడ్డాడు. దాంతోపాటు టీ20 ప్రపంచకప్ నకు దూరమయ్యాడు. స్పిన్ ఆల్ రౌండర్ గా, బ్యాటర్ గా, చురుకైన ఫీల్డర్ గా జడేజా జట్టులో చాలా కీలకం. అలాగే టీమిండియా బౌలింగ్ లో ప్రధాన ఆటగాడు జస్ప్రీత్ బుమ్రా గాయంతోనే ఆసియా కప్, టీ20 ప్రపంచకప్ ఆడలేదు. బుమ్రా లేని మన బౌలింగ్ గాడి తప్పింది. ముఖ్యంగా డెత్ ఓవర్లలో బుమ్రా లేని లోటు స్పష్టంగా కనిపించింది. ఇక మరో ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమి తరచుగా గాయపడుతూనే ఉంటాడు. ఇక వికెట్ కీపర్ రిషభ్ పంత్ ను అర్ధంతరంగా బంగ్లా సిరీస్ నుంచి తప్పించారు. అతనికి ఏమైంది అనేది ఇప్పటివరకు స్పష్టత లేదు. ఇప్పుడు రోహిత్, చాహర్, కుల్దీప్ సేన్ లు గాయపడ్డారు. మొన్నటివరకు కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, హర్షల్ పటేల్ గాయాలపాలై కోలుకుని వచ్చారు. ఇలా దాదాపు ఇండియా టీం మొత్తం గాయాలంతో సహవాసం చేస్తోంది. ప్రస్తుతం భారత క్రికెట్ లో ఫిట్ గా ఉంది ఎవరు అంటే విరాట్ కోహ్లీ అనే సమాధానం వస్తోంది. అవును అలుపెరగని క్రికెట్ ఆడుతున్నా.. 34 ఏళ్ల వయసులోనే అథ్లెట్లను తలపించే ఫిట్ నెస్ తో ఉంటాడు కోహ్లీ. బ్యాటింగ్ లో అయినా, ఫీల్డింగ్ లో అయినా చిరుతలా కదులుతాడు. సంవత్సరాల నుంచి కష్టపడి తన ఫిట్ నెస్ ను కాపాడుకుంటున్నాడు. విరాట్ కెప్టెన్ గా ఉన్నప్పుడు జట్టులో అత్యున్నత ఫిట్ నెస్ ప్రమాణాలు నెలకొల్పాడు. అయితే రోహిత్ కెప్టెన్ అయ్యాక అలా లేదు. ప్రస్తుత జట్టులో ఎవరూ అంత ఫిట్ గా ఉన్నట్లు కనిపించడంలేదు. పరుగులు ఆపడంలోనూ, క్యాచులు పట్టడంలోనూ మన జట్టు ప్రదర్శన ఎలా ఉందో చూస్తూనే ఉన్నాం. ప్రస్తుతం భారత జట్టులో ఫిట్ నెస్ ప్రమాణాలు మునుపటిలా లేవన్నది మాత్రం సుస్పష్టం.భారత జట్టులో ఎవరైనా ఆటగాడు గాయపడితే బెంగళూరు లోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్ సీఏ)కు వెళతారు. అక్కడ ఉండి కోలుకుంటాడు. తిరిగి ఫిట్ నెస్ సంపాదించుకుంటాడు. అయితే ఇప్పుడు ఎన్ సీఏ పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కారణం.... అక్కడకు వెళ్లి వచ్చినవారు కూడా మళ్లీ వెంటనే గాయాల బారిన పడడం. దీపక్ చాహర్ అక్కడకు వెళ్లి కోలుకుని వచ్చాడు. అయితే మళ్లీ బంగ్లాతో సిరీస్ లో గాయపడ్డాడు. అంతకుముందు బుమ్రా కూడా ఎన్ సీఏ నుంచి వచ్చాడు. అయితే మళ్లీ వెంటనే గాయపడ్డాడు. మరి ఎన్ సీఏ ఏం చేస్తున్నట్లు. ఒకసారి గాయపడి ఎన్ సీఏకు వెళ్తే మళ్లీ వారు ఫిట్ గా ఉన్నట్లు తేలిస్తేనే టీమిండియాకు ఆడతారు. అలాంటిది అక్కడ నుంచి వచ్చిన ఆటగాళ్లు వెంటనే గాయపడడం ప్రశ్నలకు తావిస్తోంది.అలాగే జట్టులో ఆటగాళ్ల ఫిట్ నెస్, డైట్ లాంటి వ్యవహారాలు చూసుకోవడం... ఫిజియోలు, మసాజర్లు, సపోర్ట్ స్టాఫ్ పని. మరి వారంతా పనిచేస్తున్నప్పటికీ జట్టులో మెరుగైన ఫిట్ నెస్ మాత్రం కనిపించడంలేదు. 'ఈ ఆటగాళ్లలో చాలామంది క్రికెటర్లలా కాకుండా ఫుట్ బాల్ క్రీడాకారులు, బాస్కెట్ బాల్ ఆటగాళ్లలా శిక్షణ పొందుతున్నారు. మాకు క్రికెట్- నిర్దిష్ట శిక్షణ అవసరం. అయితే భారత్ లో అది జరగడంలేదు. అయితే దీనికి నేను అథ్లెట్లను నిందించను.' అని భారత జట్టు మాజీ ట్రైనర్ రామ్ జీ శ్రీనివాసన్ చెప్పారు. ఆయన వ్యాఖ్యలను బట్టి జట్టులో ఏం జరుగుతోందో తెలుస్తోంది. మొత్తంగా చూసుకుంటే భారత జట్టు ప్రదర్శన మైదానంలోనే కాదు బయట బాగాలేదు. అసలు బీసీసీఐకు, టీం మేనేజ్ మెంటుకు మధ్య సఖ్యత లేనట్లు సమాచారం. కొన్నివారాల క్రితం చేతన్ శర్మను చీఫ్ సెలెక్టరుగా తొలగించారు. ఫాంలోని పంత్ కు అవకాశాల మీద అవకాశాలు ఇస్తున్నారు. ఇప్పుడసలు అతనికి ఏమైందో స్పష్టతలేదు. ఇదంతా టీం మేనేజ్ మెంట్, బీసీసీఐ మధ్య సఖ్యత లేదనడానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఏదేమైనా టీమిండియా ఆటతీరు నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఫార్మాట్లతో సంబంధం లేకుండా ఆట పడిపోతోంది. ఆసియా కప్, టీ20 ప్రపంచకప్, న్యూజిలాండ్ తో వన్డే సిరీస్, ఇప్పుడు బంగ్లాతో వన్డే సిరీస్ కోల్పోవడం అందుకు నిదర్శనం.

# స్ట్రాబెర్రీ కేరాఫ్ ఏజెన్సీ

విశాఖపట్టణం, డిసెంబర్ 10, అమెరికాలో పురుడు పోసుకున్న లవ్ ఫ్రూట్.. స్ట్రాబెరీ పంట ఇప్పుడు మన చెంతే విరగ్గాస్తోంది. ఆంధ్రా కాశ్మీర్‌గా ప్రసిద్ధి చెందిన లంబసింగిలో గిరి రైతులు విజయవంతంగా ఈ పంటను సాగుచేస్తున్నారు. ఈ సీజన్ లో స్ట్రాబెర్రీ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. గులాబీ జాతికి చెందిన స్ట్రాబెర్రీని మన దేశంలో ఈశాన్య రాష్ట్రాల్లో అధికంగా సాగుచేస్తున్నారు. రుచి, పరిమాణం, ఆకారం ఆధారంగా 500పైబడిన రకాలున్నాయి. లంబసింగి ప్రాంతంలో 'వింటర్ డాన్' అనే రకాన్ని రైతులు సాగుచేస్తున్నారు. స్ట్రాబెర్రీ మొక్క దిగువ భాగంలో ఫలాలు వస్తాయి. బెర్రీలు నేలకు తగలకుండా మొక్కచుట్టూ ఎండు గడ్డి వేస్తారు. లేదా పరదాలు పరుస్తారు.విశిష్టత కలిగిన స్ట్రాబెర్రీ సాగుకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ జిల్లా వాతావరణం అనుకూలంగా మారింది. 1995లో చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి లంబసింగి అటవీ ప్రాంతం.. స్ట్రాబెరీ సాగుకు అనుకూలమని నిర్ధారించారు. మొదటి సారి సాగులోనే మంచి ఫలితం రావడంతో ఇక ఈ ఫలం సాగుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. చింతపల్లి మండలం లంబసింగికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గొందిపాకలు గ్రామానికి చెందిన రైతు ఏజెన్సీ ప్రాంతంలో తొలిసారి స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారు. 2008లో పుణె నుంచి స్ట్రాబెర్రీ మొక్కలను దిగుమతి చేసుకుని ఎకరం విస్తీర్ణంలో నాటారు. అయితే మొదట్లో నీటి సదుపాయం లేకపోవడంతో పెట్టుబడి కూడా సరిగా రాలేదు. అయినా అనుకూలమైన వాతావరణంలో స్ట్రాబెర్రీ సాగుపై నమ్మకం పెట్టుకున్న ఆ రైతు.. సాగు కొనసాగిమాచాడు. ఇప్పుడు లాభల పంట పందితున్నారు. 2019 నవంబరులో రెండు ఎకరాల్లో స్ట్రాబెర్రీ సాగు చేపట్టిమంచి లాభాలను అర్జించారు.లంబసింగిలో నాలుగేళు ్లగా స్ట్రాబెర్రీ సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. రైతు కుశలవుడుని ఆదర్శంగా తీసుకుని కొంత మంది మైదాన ప్రాంత రైతులు లంబసింగి పరిసర ప్రాంతాల్లో భూములను లీజుకు తీసుకుని 2018 నుంచి స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారు. 2020 నుంచి స్థానిక గిరిజన రైతులు కూడా స్ట్రాబెర్రీ సాగు ప్రారంభించారు. ప్రస్తుతం లంబసింగి, రాజుపాకలు, గొందిపాకలు, సిరిపురం, లబ్బంగి, చీకటిమామిడి, చిట్రాళ్లగొప్పు గ్రామాల్లో సుమారు 50 ఎకరాల్లో స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారు. లంబసింగి పరిసర ప్రాంతాల్లో రైతులు పండిస్తున్న స్ట్రాబెర్రీలను పర్యాటకులే అధికంగా కొనుగోలు చేస్తున్నారు. లంబసింగి ప్రకృతి అందాలను వీక్షించేందుకు నవంబరు మొదటి వారం నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు నిత్యం వేల సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. రైతులు పండించిన స్ట్రాబెర్రీల్లో 80 శాతం స్థానికంగానే అమ్ముడవుతుండగా, మిగిలిన 20 శాతాన్ని మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారు.లంబసింగి ప్రాంతంలో స్ట్రాబెర్రీ దిగుబడులు ప్రారంభమయ్యాయి. స్థానికంగానే 200 గ్రాములు వంద రూపాయలకు విక్రయిస్తున్నారు. లంబసింగి పరిసర ప్రాంతాల్లో ఐదేళ్లగా గిరిజన, కౌలు రైతులు స్ట్రాబెర్రీ సాగు చేస్తున్న విషయం తెలిసిందే. శీతాకాలంలో పండే స్ట్రాబెర్రీ పంటను ఈ ప్రాంతం సందర్శనకు వచ్చే పర్యాటకులు కొనుగోలు చేస్తుండడంతో రైతులకు మార్కెటింగ్ సమస్య తలెత్తడంలేదు. ఈ ఏడాది లంబసింగి పరిసర ప్రాంతాల్లో సుమారు 50 ఎకరాల్లో స్ట్రాబెర్రీ వేశారు. కొద్ది రోజుల నుంచి పండ్లు పక్వానికి రావడంతో రైతులు కోయడం ప్రారంభించారు. లంబసింగి జంక్షన్, లంబసింగి, రాజుపాకలు, చిట్రాళ్లగొప్పు గ్రామాల వద్ద రహదారికి ఇరువైపులా స్టాల్స్ ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు. 200 గ్రాముల చొప్పున పండ్లను ప్యాకింగ్ చేసి ఒక్కో ప్యాకెట్‌ను వంద చొప్పున అమ్ముతున్నారు. లంబసింగి సందర్శనకు వస్తున్న పర్యాటకులు స్ట్రాబెర్రీ తోటల వద్దకు వెళ్లి తాజా పండ్లను కొనుగోలు చేస్తున్నారు.అల్లూరి మన్యంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం స్టాబెర్రీకి అనుకూల వాతావరణం. ఎకరానికి 20 నుండి 22వేల మొక్కలను నాటుకోవాలి. దిగుబడి 8 నుండి 10 టన్నుల వరకు పంట వస్తుంది. స్టాబెర్రీ చాలా సున్నితంగా ఉంటుంది. నేల ద్వారా సంక్రమించే తెగుళ్లపై జాగ్రత్తలు పాటిస్తే.. మరింత నాణ్యమైన దిగుబడి వస్తుందంటున్నారు శాస్త్రవేత్తలు. మీరు ఎప్పుడైనా లంబసింగి ఏజెన్సీకి ఈ సీజన్లో వెళ్లినట్టు అయితే.. తాజాగా లభించే ఈ మధుర ఫలాన్ని ఆరగించి? ఆ మధుర జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకోండి

# వారాహిపై ముందుకా... వెనుకకా...

విజయవాడ, డిసెంబర్ 10, ట్రెండ్ ఫాలో అవను.. ట్రెండ్ సెట్ చేస్తా.. అనేది జనసేన అధినేత పవన్ కల్యాణ్ మేనరిజమ్. సినిమాల్లోనే కాదు.. పాలిటిక్స్‌లో కూడా పంచూ పవరూ ఉంటేనే కిక్కు అంటున్నారు. అదే సీక్వెన్స్‌లో ఆయన లేటెస్ట్‌గా చేసిన ఒక దుస్సాహసం.. బూమరాంగ్ అవుతోందట. ముచ్చటపడి తయారు చేసుకున్న వారాహి వాహనం షెడ్డుకే పరిమితమయ్యే ప్రమాదంలో పడిందట. అవును, ఎన్నికల యుద్ధానికి సిద్ధం అనే ట్యాగ్‌తో జనసేన ఇంట్రడ్యూస్ చేసుకున్న పవన్‌కల్యాణ్ చైతన్యరథం ఇప్పుడు కొత్త చిక్కుల్లో పడింది. హైఎండ్ సెక్యూరిటీ సిస్టమ్.. లోపలొక ఫోల్డబుల్ మీటింగ్ రూమ్.. టాప్ మీదికి చేరుకోడానికి ఒక పవర్‌లిఫ్టు.. రిఫ్రెష్‌మెంట్ డెస్క్.. ఇటువంటి స్పెషాలిటీస్ బోలెడన్ని. కానీ.. వీటితో పాటు గేర్లు, యాక్సిలేటర్లూ ఉన్నట్టే బండికి బ్రేకులు కూడా ఉంటాయ్‌గా.. ఆ బ్రేకులే పడబోతున్నాయట జనసేన వారి వారాహికి.మిలిటరీ తప్పితే మరే ప్రయివేటు వ్యక్తులూ తమ వెహికల్స్‌కి ఆలీవ్ గ్రీన్ కలర్ వాడటం నిషిద్ధం. అలా వాడితే రిజిస్ట్రేషన్ చెయ్యకూడదన్నది 1989 నాటి సెంట్రల్ మోటార్ వెహికల్ చట్టంలోని నిబంధన. ఆఖరికి మోటార్ బైక్ మీద కూడా ఆలివ్‌గ్రీన్ కనిపించకూడదన్నది రూల్. ఇంకేముంది.. జనసేన ఖాతాలో మరో విజయం.. అంటూ అధికారపక్షం నుంచి వీర లెవల్లో సెటైర్లు షురూ అయ్యాయి. పవన్ కళ్యాణ్ ప్రచార వాహనం 'వారాహి'కి తెలుపు, నలుపు, మరో ఇతర రంగు కాకుండా పసుపు రంగు వేసుకుంటే సరిపోతుందని మాజీ మంత్రి పేర్ని నాని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వారాహి వాహనానికి మిలటరీ వాహనాలకు మాత్రమే వేసే ఆలీవ్ గ్రీన్ రంగు వేశారని, ఇది చట్టవిరుద్ధమని చెప్పారు. ఆ వాహనానికి రిజిస్ట్రేషన్ కూడా చేయరని, లక్షల పుస్తకాలు చదివానని చెప్పే పవన్.. ఇండియన్ మోటర్ వెహికల్ యాక్ట్ పుస్తకాన్ని చదివే సమయం దొరకలేదా? అని ఎద్దేవా చేశారు. ఇలాంటి వేషాలు సినిమాలో వేయవచ్చని, నిజ జీవితంలో కుదరదని అన్నారు. డబ్బులు ఉన్న ప్రతి ఒక్కరూ వ్యాన్లను కొనుక్కుని యుద్ధం చేస్తామంటే నడవదన్నారు. కాల్‌షీట్ పొలిటీషియన్ కావడం వల్లే ఆయన ఇలా చేస్తున్నారని, చంద్రబాబు రాసిచ్చే స్క్రిప్ట్ చదవడం మినహా ఆయనకు ఏదీ తెలియదని విమర్శించారు.ఇదిలాఉంటే.. కస్టమైజ్డ్ వాహనం రోడ్డెక్కాలంటే బోలెడన్ని ఫార్మాలిటీస్ ఉంటాయ్. రవాణా శాఖ అనుమతి లేకుండా ఏ వెహికల్లూ బైటికి రాదు. సేఫ్టీ, ఫిట్నెస్, కలరూ గట్రా అన్నీ పరిశీలించాకే అప్రూవల్ ఇస్తారు. ఈ విషయం జనసేన స్ట్రాటజిస్టులకు తెలియదా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఆలివ్ గ్రీన్ రంగులేసుకుని రోడ్ల మీద తిరిగే మిగతా టూవీలర్లు, ఫోర్ వీలర్ల సంగతేంటి? అని జనసేన నుంచి వస్తున్న ప్రశ్నలు. సాక్షాత్తూ బ్రాండెడ్ కంపెనీలే మీక్కావల్సిన రంగు మా దగ్గర వుంది అంటూ.. కోరిన రంగులేసి సప్లయ్ చేస్తుంటే వాటినెవ్వరూ ప్రశ్నించరేం అని నిలదీస్తున్నారు జనసైనికులు. ఆమాటకొస్తే తెలుగుదేశం ఆవిర్భావం కోసం ఎన్టీఆర్ ఎక్కిన చైతన్య రథం రంగు కూడా దాదాపుగా ఆలివ్‌గ్రీనే అని కొత్త లాజిక్కును తెరమీదకు తెస్తున్నారు పవన్.

రోజంతా ట్వీట్స్..

ఎన్నికల యాత్ర కోసం తాను సిద్ధం చేసుకున్న వారాహి వాహనంపై వైఎస్ఆర్‌సీపీ నేతలు విమర్శలు చేయడాన్ని పవన్ కల్యాణ్ తీవ్రంగా తీసుకున్నారు. వాహనానికి వేసిన రంగు చట్ట విరుద్ధమని.. చెల్లదని.. ఆర్టీఏ అనుమతి ఇవ్వదని మాజీ మంత్రి పేర్ని నాని ప్రకటించారు. పలువురు వైఎస్ఆర్?పీ నేతలు అదే చెబుతున్నారు. దీనిపై జనసేన సీనియర్ నాదెండ్ల మనోహర్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. తమకు చట్టాలు తెలియవా అని ప్రశ్నించారు. అంతా చట్ట ప్రకారమే ఛేశామన్నారు. ఈ అంశంపై పవన్ కల్యాణ్ రోజంతా .. వైఎస్ఆర్‌సీపీపై విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఉదయమే ఆలీవ్ గ్రీన్ కలర్ షర్ట్‌ను పోస్ట్ చేసి.. కనీసం తాను ఈ చొక్కానైనా వేసుకోనిస్తారా అని ప్రశ్నించారు. తరవాత విశాఖలోని ఓ పచ్చన ప్రాంతాన్ని చూపించి ఇలాంటి గ్రీన్ అయితే మీకు ఇష్టమేనా అని పోస్ట్ చేశారు. అది వైజాగ్ స్టేడియం పక్కన ఉన్న స్థలంగా భావిస్తున్నారు. ఇటీవల ప్రధాని మోదీ వస్తున్నారని చెప్పి.. ఆ ప్రాంతంలో ఉన్న పచ్చదనం మొత్తాన్ని కట్ చేసేశారు. విశాలమైన స్థలంగా మార్చారు. దీన్నే సెటైరిక్‌గా పవన్ కల్యాణ్ గుర్తు చేశారని భావిస్తున్నారు. తర్వాత పవన్ కల్యాణ్‌కు మాత్రమే రూల్స్ అమలు చేస్తారా అని ఆలీవ్ గ్రీన్ కలర్‌లో ఉన్న కొన్ని వాహనాల ఫోటోలను పోస్ట్ చేశారు. ఈర్ష్యతో వైసీపీ రోజు రోజుకు కుంచించుకుపోతోందని మరో ట్వీట్ చేశారు. ఆ తర్వాత టిక్కెట్ రేట్లు.. రంగులు వంటి వాటి మీద కాదని..అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. పవన్ కల్యాణ్.. వైఎస్ఆర్‌సీపీ తన విషయంలో అన్నింటినీ వివాదాస్పదం చేయడాన్ని తీవ్రంగా తీసుకున్నారు.

# గుజరాత్ తరహా ప్లాన్ లో వైసీపీ



విజయవాడ, డిసెంబర్ 10 కానీ ఆంధ్రప్రదేశ్ లో ఆ పరిస్థితులు ఉన్నాయా? అంటే లేవనే చెప్పాలి. ఇక్కడ అలాంటి సెంటిమెంట్ లేదు. బలహీనమైన ప్రతిపక్షం అంటూ లేదు. జగన్ ఓటమి పాలయితే ఏమవుతుందోనన్న ఆందోళన ఆంధ్రప్రజల్లో అసలే ఉండదు. కానీ జగన్ కు ఒక అనుకూలత కూడా ఉంది. అభ్యర్థులను మార్చగల ధైర్యం ఉంది. మంత్రులను తప్పించగల సత్తా జగన్ కు ఉంది. అంతవరకూ జగన్ చేయగలరు. దాంతోనే గెలుపు సాధ్యమవుతుందా? అంటే చెప్పలేం. ఎందుకంటే జగన్ పాలనపై సంతృప్తి ఎన్ని వర్గాల్లో ఉందో? అంతే అసంతృప్తి మరికొన్ని వర్గాల్లో నెలకొని ఉంది. ముఖ్యంగా ధనిక, ఎగువ మధ్యతరగతి ప్రజలతో పాటు ప్రభుత్వోద్యోగులు సయితం జగన్ ప్రభుత్వం పట్ల అసంతృప్తిగా ఉన్నారు. కానీ వీరిలో ఎంతమంది పోలింగ్ కేంద్రాలకు తరలి వస్తారన్నదే ప్రశ్న.జగన్ ఆశలన్నీ పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు, మహిళలపైనే. ఆయన అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రత్యేకంగా తనకంటూ ఓటు బ్యాంకును ఏర్పరచుకుంటూ వస్తున్నారు. దాదాపు మూడున్నర కోట్ల కుటుంబాలకు ఆర్థికంగా లబ్ది చేకూర్చేలా వివిధ పథకాల ద్వారా నేరుగా.. ఠంచనుగా వారి ఖాతాల్లో నగదును జమ చేస్తున్నారు. ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి రెండు నుంచి పది లక్షలు వచ్చిన కుటుంబాలు కూడా ఉన్నాయి. జగన్ అధికారంలోకి రాకపోతే ఈ సొమ్ములు తమకు రావన్న భయం వారిలో ఉన్నంత కాలం ఈ ఓట్లు వైసీపీ గడప దాటి ఎటూ పోవు. అందులో ఎలాంటి సందేహం లేదు. అయితే వీరందరినీ పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి తమకు ఓటు వేయించుకోవాల్సిన బాధ్యత కిందిస్థాయి కార్యకర్తలపై ఉంది. అందులో సక్సెస్ అయితే కనీసం 175 నియోజకవర్గాలని చెబుతున్నా.. 95 స్థానాలను దక్కించుకుని రెండోసారి అధికారంలోకి వచ్చే వీలుంది. అందుకే జగన్ నిన్న ఎమ్మెల్యేలు, పరిశీలకులు, జిల్లా ఇన్‌ఛార్జులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. బూత్ కమిటీలతో పాటు ప్రతి యాభై ఓటర్లకు ఒక పార్టీ ప్రతినిధిని నియమించాలని ఆదేశించారు. ప్రతి యాభై కుటుంబాలను ఒక క్లస్టర్ గా చేశారు. ప్రతి క్లస్టర్ కు ప్రతినిధిని నియమించుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా 5.20 లక్షల మంది గ్రామ సారథులను నియమించుకోవాలని జగన్ నేతలను ఆదేశించారు. ప్రతి క్లస్టర్ కు ఇద్దరు గ్రామ సారథులను నియమించాలని సూచించారు. ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లను నియమించుకోవాలని చెప్పారు. డిసెంబరు 20వ తేదీకల్లా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మరి గుజరాత్ ఎన్నికల తరహాలోనే కనీసం రెండు కోట్ల మందికి పైగా ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకునేందుకు వీలుగా ప్రచార కార్యక్రమాన్ని కూడా రూపొందించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. మరి చివరకు ఫలితం ఎలా ఉంటుందో తెలీదు కానీ గుజరాత్ లో సాధ్యం అయింది.. ఇక్కడ ఎందుకు కాదు? అన్న ప్రశ్నను నేతల ముందు జగన్ ఉంచారని చెబుతున్నారు.

## విశాఖ నుంచే ఎంపీగా పోటీ

విశాఖపట్టణం, డిసెంబర్ 10, సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మినారాయణ వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తానని చెబుతున్నారు. కానీ ? పార్టీ నుంచి అన్న దానిపై ఆయనకే స్పష్టత లేదు. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆయన తాను ఏ పార్టీలో చేరుతానన్న దానిపై అనేక రకాల చర్చలను సోషల్ మీడియాలో నిర్వహిస్తున్నారని.. మన వ్యవస్థలో స్వతంత్రంగా కూడా పోటీ చేసే అవకాశం ఉందని గుర్తు చేశారు. తాను ఏ పార్టీ తరపున పోటీ చేయాలన్నది ఎన్నికల సమయంలో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటానన్నారు. ఇంకా ఏ పార్టీ అనేది డిసైడ్ చేసుకోలేదని స్పష్టం చేశారు. అయితే ఎన్నికల్లో పోటీ మాత్రం ఖాయమని చెబుతున్నారు. విశాఖ నుంచి గత ఎన్నికలలో జనసేన తరపున పోటీ చేసిన వీవీ లక్ష్మినారాయణ.. ఓడిపోయినప్పటికీ విశాఖలో చురుగ్గా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కానీ పవన్ కల్యాణ్ మళ్లీ సినిమాలు చేయడం ప్రారంభించడంతో అసంతృప్తితో ఆ పార్టీకి రాజీనామా చేశారు. పవన్ సినిమాలు చేయనని చెప్పి చేస్తున్నందున పార్టీకి సమయం కేటాయించలేరని చెప్పి ఆయన రాజీనామా చేశారు. ఆ తర్వాత కౌలు వ్యవసాయం చేస్తూ.. మరో వైపు రైతుల కోసం ఓ స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. అయితే రాజకీయంగా మాత్రం యాక్టివ్‌గానే ఉన్నారు. తరచూ విశాఖలో పర్యటిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై వీవీ లక్ష్మినారాయణ న్యాయపోరాటం చేస్తున్నారు. ఉద్యమం చేస్తున్న ఉద్యోగ సంఘాలకు మద్దతుగా ఉంటున్నారు. వీవీ లక్ష్మినారాయమ పిటిషన్‌పై హైకోర్టులో పలుమార్లు వాదనలు జరిగాయి. సీనియర్ లాయర్లతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చట్ట విరుద్ధమని వాదిస్తున్నారు. దీనిపై ఎలాంటి తీర్పు వస్తుందో కానీ.. వాదనలకు స్వయంగా లక్ష్మినారాయణ కూడా హాజరవుతున్నారు. విశాఖ సమస్యలపైనా స్పందిస్తున్నారు. పోటీ కోసం గ్రౌండ్ రెడీ చేసుకుంటున్నారు. రాజకీయాల్లోకి వచ్చేందుకే.. ఐపీఎస్ సర్వీస్‌కు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న వీవీ లక్ష్మినారాయణ మొదట సొంత పార్టీ పెట్టే దిశగా ప్రయత్నాలు చేశారు. చివరికి ఏదీ సాధ్యం కాకపోవడంతో.. చివరి క్షణాల్లో జనసేన పార్టీలో చేరారు.ఈ సారి ఏ పార్టీలో చేరుతారన్నదానిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. జగన్ అవినీతి కేసుల్ని పూర్తిగా దర్యాప్తు చేసిన అధికారిగా ఆయన ఆ పార్టీలో చేరలేరు. జనసేన పార్టీలో చేరి పవన్ కల్యాణ్ సినిమాలు చేస్తున్నందున రాజీనామా చేశారు..¯ సినిమాలు చేస్తున్నందున అదే పార్టీలోకి చేరడానికి? మొహమాట పడుతూ ఉండవచ్చు. ఇక టీడీపీలో చేరితే.. రాజకీయంగా విమర్శలతో ఎటాక్ చేయడానికి వైఎస్ఆర్‌సీపీ ఎప్పుడూ రెడీ ఉంటుంది.బీజేపీలో చేరలేరు చేరినా ప్రయోజనం ఉండదు.అందుకే వీవీ లక్ష్మినారాయణ...కుదిరేతేపార్టీ లేకపోతే..స్వతంత్రం ఆప్షన్ పెట్టుకున్నారు.

## సంగీత ప్రపంచానికి మకుటం లేని మహారాణి ఎమ్మెస్ సుబ్బులక్ష్మి

-నేడు ఆమె వర్ధంతి



ఎం.ఎస్.సుబ్బులక్ష్మి లేదా ఎం.ఎస్.గా పేరుగాంచిన మదురై షణ్ముఖవడివు సుబ్బులక్ష్మి కర్ణాటక సంగీత విద్వాంసురాలు, గాయని , నటి. ఈమె భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని పొందిన మొట్టమొదటి సంగీత కళాకారిణి, ఆసియా నోబెల్ ప్రైజ్‌గా పరిగణించే రామన్ మెగసెసే పురస్కారం పొందిన తొలి భారతీయ సంగీత కళాకారిణి. సంగీత ప్రపంచానికి మకుటం లేని మహారాణిగా ఎన్నో అవార్డులను ఎంఎస్ సుబ్బులక్ష్మి సొంతం చేసుకున్నారు. టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసురాలిగా కూడా ఆమె సేవలందించారు. తెలుగు నేలపై ప్రముఖంగా వినిపించే వేంకటేశ్వర సుప్రభాతం పాడింది కూడా ఆమే.కర్ణాటక సంగీత విద్వాంసురాలు మదురై షణ్ముఖవడివు సుబ్బులక్ష్మి సెప్టెంబరు 16, 1916న తమిళనాడులోని మదురైలో జన్మించారు. తల్లిదండ్రులు సుబ్రహ్మణ్య అయ్యర్, షణ్ముఖవడివేర్. ఆమె నానమ్మ అక్కమ్మాళ్ వయొలిన్ విద్వాంసురాలు.చాలా చిన్నవయసులోనే సుబ్బులక్ష్మి సంగీతంపై ఆసక్తి పెంచుకున్నారు. సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ వద్ద కర్ణాటక సంగీతాన్ని, పండిట్ నారాయణరావ్ వ్యాస్ శిక్షణలో హిందుస్థానీ సంగీతాన్ని సాధన చేశారు.భారతరత్న పురస్కారాన్ని పొందిన తొలి సంగీత విద్వాంసురాలు సుబ్బులక్ష్మి. అంతేకాదు, ఆసియా నోబెల్ బహుమతిగా చెప్పుకునే రామన్ మెగసేసే అవార్డు పొందిన తొలి భారతీయ సంగీత విద్వాంసురాలు కూడా.17 సంవత్సరాలకే సొంతంగా ప్రదర్శనలిచ్చే స్థాయికి ఎదిగారు సుబ్బులక్ష్మి. భారత దేశ సాంస్కృతిక రాయబారిగా లండన్, న్యూయార్క్, కెనడా వంటి దేశాల్లో కూడా సంగీత ప్రదర్శనలిచ్చారు.1927లో తన 11ఏళ్ల వయసులో సుబ్బులక్ష్మి తిరుచిరాపల్లిలో తొలి ప్రదర్శన ఇచ్చారు. దీన్ని తిరుచిరాపల్లికి చెందిన కాంగ్రెస్ నేత నటేశ అయ్యర్ ఏర్పాటు చేశారు.1936లో సుబ్బులక్ష్మి మద్రాసుకు చేరారు. 1938లో సేవాసదన్ అనే సినిమా ద్వారా వెండితెరపై అరంగేట్రం చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన సంగీత విద్వాంసురాలిగా కూడా సుబ్బులక్ష్మి సేవలందించారు. 2004 డిసెంబరు 11న చెన్నైలో మరణించారు.

## ఉధృతంగా మారిన మండుస్ తుఫాన్ ప్రభావం

తిరుపతి మండూస్ తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాలో ఉధృతంగా మారింది. శుక్రవారం రాత్రినుంచి భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. జగనన్నకాలనీలు నిండా నీట మునిగాయి. వీధులు, రహదారులు ఏరులుగా సెలయేరులుగా మారాయి. వలస కూలీలు పారుతున్న వర్షపు నీటిలో చేపలు పట్టుకుంటున్న వీడియోలు వైరల్ అయ్యాయి.

# కృష్ణా జిల్లా రాజకీయాల్లో సంచలనం

విజయవాడ, డిసెంబర్ 10, టీడీపీ నేత వంగవీటి రాధా, వైసీపీ మాజీ మంత్రి కొడాలి నాని కలవడం ఉమ్మడి కృష్ణా జిల్లా రాజకీయాల్లో సంచలనంగా మారింది. గుడివాడలోని ఓ వైసీపీ లీడర్ ఇంట్లో జరిగిన వివాహానికి హాజరైన వీరిద్దరు కాసేపు ముచ్చటించుకున్నారు. ఇలా వీళ్లిద్దరు కలవడం కొత్త కాకపోయినా ఇప్పుడున్న పొలిటికల్ సిచ్చుయేషన్ కారణంగా హాట్‌టాపిక్ అవుతోంది. కొడాలి నాని, వంగవీటి రాధ కలసి గుడివాడలో వైసీపీ నాయకుడు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. కొడాలి నాని గుడివాడలోనే ఉంటారు. వంగవీటి రాధ మాత్రం విజయవాడలో ఉంటారు. వైసీపీ నేత పెళ్ళి వేడుకకు రాధను ఆహ్వానించారు. ఇదే విషయాన్ని ఆహ్వానితులు కొడాలికి కూడా తెలియచేశారు. దీంతో వంగవీటి రాధ కోసం సుమారు అరగంటపాటు కొడాలి నాని వెయిట్ చేసి మరీ కలిశారు. వంగవీటి రాధ కారు దగ్గరకు వెళ్లి మరి రిసీవ్ చేసుకున్న కొడాలి నాని, ఇద్దరు కలసి వెళ్లి వధూవరనులను ఆశీర్వదించారు. దీంతో వైసీపీలో ఉన్న కొడాలి, టీడీపీలో ఉన్న రాధ కలయికపై మరోసారి రాజకీయవర్గాల్లో చర్చ మెదలైంది. ఇందులో కొత్తేమి లేదని వంగవీటి రాధ, కొడాలి నాని అనుచరులు చెబుతున్నారు. వీరిద్దరు ఎప్పటి నుంచో స్నేహితులు కావడంతో కలిసి పెళ్లికి హాజరయ్యారని అంటున్నారు. ఈ ఇద్దరు నేతలు ఎప్పుడు కలుసుకున్నా రాజకీయంగా చర్చ నడుస్తుంది. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. ఇద్దరు నేతలది వేర్వురు సామాజిక వర్గాలు. వంగవీటి రాధ కాపు సామాజిక వర్గానికి కీలక నేతగా ఉన్నారు. మాజీ శాసన సభ్యుడు కూడా 2019సార్వత్రికి ఎన్నికలకు ముందు వరకు వైసీపీలోనే ఉన్న వంగవీటి రాధ ఆ తరువాత టీడీపీలో చేరారు. ఇది రాజకీయంగా సంచలనమైంది. ఇక కొడాలి నాని కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. గుడివాడ నుంచి వరుస విజయాలు సాధిస్తూ వైసీపీలో చేరి మంత్రి కూడా అయ్యారు. ఈ ఇద్దరు ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ నేతలు. దీంతో ఇద్దరు నేతలు ఎప్పుడు కలుసుకున్నా, రాజకీయ వర్గాల్లో చర్యలు సర్వసాధారణంగా మారాయి. రాజకీయంగా ఈ ఇద్దరు నాయకులు వేర్వురు పార్టీల్లో ఉన్నారు. గుడివాడ శాసన సభ్యుడు కొడాలి నాని వ్యవహారశైలిపై టీడీపీ శ్రేణులు తీవ్ర స్దాయిలో ఫైర్ అయ్యారు. ముఖ్యంగా అసెంబ్లీలో భువనేశ్వరి ప్రస్తానాన్ని నాని తీసుకొచ్చారి... దీనిపై కొడాలి నానికి ఇంటా బయట తీవ్ర వ్యతిరేక వ్యక్తమైంది. అతి మరింత తీవ్రరూపం దాల్చక ముందే వంగవీటి రాధ దాన్ని తగ్గించారని ప్రచారం ఉంది. వైసీపీని వదిలి టీడీపీలోకి వెళ్లిన రాధను తిరిగి తీసుకు వచ్చేందుకు కొడాలి ప్రయత్నిచారని టాక్ నడుస్తోంది. కాపు వర్గం నేతల్లో వంగవీటి కీలకం కావటంతో వైసీపీకి అవసరం ఉందనే కోణంలో కొడాలి ప్రయత్నించారని తెలుస్తోంది. అయితే అది సాధ్యం కాలేదని కూడ పార్టీ నేతల్లో ప్రచారం ఉంది. ఇలా ఇరువురు నేతలు ఒకరిని ఒకరు సపోర్ట్ చేసుకోవటం తో పాటుగా రాజకీయాలకు అతీతంగా మిత్రులుగా కూడా కొనసాగుతున్నారు. అలాంటి వాళ్లు ఇప్పుడు మళ్లీ ఇలా కలుసుకోవడం భవిష్యత్ వ్యూహమేంటన్నది తెలియడం లేదు.

## వారాహి వెనుక సాయి కొర్రపాటి

ఒంగోలు, డిసెంబర్ 10 ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన జనసేన అధినేత పవర్ స్టార్ ఎన్నికల ప్రచార రథం ఎట్టకేలకు బయటకు వచ్చింది. మిలటరీ వాహనాన్ని తలపించేలా బాగా దృఢంగా ఉన్న ఈ వాహనం ఖర్చు వెనక ఉంది ఎవరు ? ఈ పేరు పెట్టింది ఎవరు ? ఎందుకు పెట్టారు ? ఏపీ ఎన్నికలకు ఇంకా టైమ్ ఉన్నా పార్టీలన్నీ ఎలక్షన్ మూడ్ లోకి వచ్చేశాయి. ముందస్తుగానే ప్రతిపక్షాలు ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నాయి. అందులో భాగంగానే జనసేన అధినేత కూడా రథయాత్రకు రెడీ అయ్యారు. దసరాకే ఈ యాత్ర ప్రారంభం కావాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఎట్టకేలకు త్వరలోనే మళ్లీ పవన్ కల్యాణ్ రథయాత్రని ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. గతంలో ఎన్నికల ప్రచారం సమయంలో పవన్ కల్యాణ్ పలు ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు విశాఖ పర్యటనని దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎన్నికల ప్రచారానికి వాహనాన్ని ఉపయోగించాలని నిర్ణయించారు. ఇప్పుడు ఆ ఎన్నికల రథం పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. ఆర్మీ వాహనాన్ని తలపించేలా సిద్ధమైన ఈ ఎన్నికల రథానికి వరాహి అని పేరు పెట్టారు. ఇప్పుడిదే అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది. వారాహి అంటే వరహరూపంలోని విష్ణుమూర్తిగా భక్తులు కొలుస్తారు. రాక్షసులు సముద్రంలో దాచిన భూమిని విష్ణుమూర్తి వరాహరూపంలో వచ్చి బయటకు తీస్తారు. అలాగే దుర్గాదేవి ఏడు రూపాల్లో ఒకటిగా కూడా చెబుతారు. ఇలా చెప్పుకుంటే పోతే ఈ పేరు వెనక చాలా పురాణగాథలే ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే చెడు మీద గెలుపుగా అభివర్ణిస్తారు. ఏపీలో జగన్ పాలనని రాక్షస పాలనగా టిడిపి-జనసేన అభివర్ణించాయి. అందుకే రానున్న ఎన్నికల్లో ఆ రాక్షసపాలనని అంతం చేసేందుకు వారాహి వాహనంతో ఎన్నికల సమరంలోకి దిగుతున్నట్లు పవన్ కల్యాణ్ సింబాలిక్ గా చెప్పాడంటున్నారు జనసేనాని. అయితే ఈ వారాహి వాహనంపై భిన్నకథనాలు వినిపిస్తున్నాయి. ఈ ఎన్నికల రథం ఖర్చంతా ఆ నిర్మాతదే అన్న టాక్ వినిపిస్తోంది. ప్రముఖ నిర్మాత, వారాహి చలనచిత్రం అధినేత సాయి కొర్రపాటి ఉన్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. బాలయ్యకి అత్యంత సన్నిహితుల్లో సాయికొర్రపాటి కూడా ఒకరన్న విషయం తెలిసిందే. వీరి కాంబోలో లెజెండ్ సినిమా వచ్చింది. అంతేకాదు సాయికొర్రపాటి టిడిపి సానుభూతి పరుడన్న టాక్ ఉంది. గతంలో అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ. 25లక్షల రూపాయలను విరాళం అందజేశారు. హుదూద్ తుపాను సమయంలో కూడా 100 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేశారు. టిడిపి-జనసేన పొత్తుల్లో భాగంగానే నిర్మాత సాయికొర్రపాటి వారాహి వాహనాన్ని సిద్ధం చేయించారన్న టాక్ బలంగా వినిపిస్తోంది. ఈ వాదనల్లో నిజం లేదంటున్నారు జనసైనికులు. దీని ఖర్చంతా పవన్ కల్యాణ్ సొంత డబ్బులేనంటున్నారు. ఎవరి వాదనలు ఎలా ఉన్నా కానీ పవన్ కల్యాణ్ వారాహి రథం మాత్రం యుద్ధానికి సిద్ధంగా ఉన్న ఆర్మీ ట్యాంకర్‌లా ఉంది. కొండగట్టులో పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత వారాహి ఏపీలో ఎన్నికల ప్రచారంలోకి దిగబోతోంది. సినిమాకు ముందు పోస్టర్, టీజర్ లాంచ్ లాగానే ఉంది పీకే వారాహి వాహనం ఇంట్రడక్షన్. వాహనం ముందు తాను పెట్టుకున్న ప్రైవేటు సెక్యూరిటీ ముందు నడుస్తుండగా ఆ భారీ వాహనం ముందుకు కదులుతున్న వీడియోను పీకే విడుదల చేశారు. టీజర్, ఫస్ట్ లుక్ అదిరింది కానీ ప్రజలు పవన్ కల్యాణ్ ను ఏవిధంగా రిసీవ్ చేసుకుంటారనేది ఇంకా తేలాలి. అంతేకాదు 2014, 2019 ఎన్నికల ప్రచారాల్లో కూడా జనం పీకే మీటింగ్స్ బాగానే వచ్చారు. జనం వచ్చారు కానీ ఓట్లే రాలేదు. మరి ఈ సారి ఏమౌతుందో చూడాలి. ప్రజలు మార్పు ను మరోసారి కోరుకుంటారా? లేదా? వెయిట్ అండ్ సీ అప్ టూ 2024.

## సింహపురిలో పట్టు సాధించేది ఎలా...

నెల్లూరు, డిసెంబర్ 10, నెల్లూరు సిటీపై నియోజకవర్గంపై జనసేన పార్టీ పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తుంది. ఈ దిశగా జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి దృష్టి సాధిస్తున్నట్టు తెలిసింది. గతంలో నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ విజయం సాధించింది. ఆనం కుటుంబీకులకు పెట్టని కోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో తొలి నుంచి వారిదే ఆధిపత్యం. ఈ నేపథ్యంలో 2009లో నెల్లూరు కార్పొరేషన్‌కు చెందిన పలు డివిజన్లు ఈ నియోజకవర్గంలో చేరాయి. నెల్లూరు సిటీ నియోజకవర్గం ఏర్పడిన తరువాత తొలిసారిగా 2009లో ప్రజారాజ్యం నుంచి పోటీ చేసిన శ్రీధర కృష్ణారెడ్డి ఆనం ఆధిపత్యాన్ని తట్టుకుని గెలుపొందారు. మళ్లీ తిరిగి ఆ స్థాయిలో పట్టు నిలుపుకునేందుకు జనసేన పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందుకే జిల్లా అధ్యక్షులుగా ఉన్న చెన్నారెడ్డి మనుకాంత్ రెడ్డి నెల్లూరు సిటీపై ప్రత్యేక శ్రద్ధపెట్టారునెల్లూరు సిటీపై పట్టు సాధించేందుకు మనుక్రాంత్ రెడ్డి రంగంలోకి దిగి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీ అధ్యక్షుడుగా ఉమ్మడి నెల్లూరు నియోజకవర్గాలను సమన్వయం చేసుకుంటూ నెల్లూరు నగరంపై ఎక్కువ దృష్టి పెట్టారు. గతంలో నెల్లూరు రూరల్ నుంచి పోటీ చేసిన మనుక్రాంత్ రెడ్డి ఓటమిపాలైయ్యారు. అయితే ఈసారి ఎలాగైనా గెలవాలన్న ఉద్దేశంతో పార్టీ అనుమతితో నెల్లూరు సిటీ నుంచి పోటీ చేయాలని చూస్తున్నారు. అయితే గతంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి నెల్లూరు సిటీ నుంచి పోటీ చేసి ఓటమిపాలైయ్యారు. ఆయన కూడా ఈసారి సిటీ టికెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. కేతంరెడ్డి సిటీపై పట్టుకోసం ప్రవన్న ప్రజాబాట కార్యక్రమం ద్వారా ప్రజలు దగ్గరవుతున్నారు. అయితే ఒక టికెట్ కోసం ఇద్దరు పోటీ పడుతున్న సమయంలో పార్టీ ఎవరికి టికెట్ ఇస్తుందో వేచిచూడాలి..నెల్లూరు సిటీ నియోజకవర్గం ఏర్పడ్డప్పటి నుంచి 2009లో ప్రజారాజ్యం పార్టీ విజయం సాధిస్తే మిగిలిన రెండుసార్లు వైసీపీ విజయం సాధించింది.

# అంతరాష్ట్ర దొంగలును అరెస్ట్ చేసిన చిత్తూరు పోలీసులు

### - 50 లక్షలు విలువ చేసే బంగారు, వెండి,3 కార్లు స్వాధీనం

చిత్తూరు జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ఛతీస్ గడ్ రాష్ట్రంలో తలదాచుకునే ఇద్దరు తమిళ దొంగలను చిత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. చిత్తూరులో ఎస్పీ రిశాంత్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసమూర్తి విలేకరుల సమావేశం నిర్వహించారు. చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ పోలీసులు కేసును ఛేదించారు. గంగాధర్ నెల్లూరు, ఐరాల బంగారు నగల దుకాణం, ఒంటరి గృహాలలో జరిగిన చోరీలపై కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని విచారణ చేపట్టగా 15 సంవత్సరాల నుండి దక్షిణ భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లోని బ్యాంకులు, బంగారు నగల దుకాణాలు, ఒంటరి ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దోపిడీదారులను అరెస్ట్ చేశారు. భారీ మొత్తంలో దోచుకుని జల్సా చేయడమే కాకుండా పోలీసులు కళ్ళు కప్పి ఇతర రాష్ట్రాల్లో తలదాచుకుంటున్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను చిత్తూరు పోలీస్ అరెస్ట్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల్లో దోపిడీలకు పాల్పడుతూ 42 కేసులు నమోదు కాబడిన ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తమిళనాడు రాష్ట్రం చెంగల్పట్టుకు చెందిన మురుగన్ శివ గురు అలియాస్ కరాటే మురుగ, అలాగే తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎం రాజా లను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపారు. ఈ నేపథ్యంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన మరో ఎనిమిది మంది పరారీలో ఉన్నారని వారిని వీలైనంత త్వరగా అరెస్ట్ చేస్తామన్నారు. ఎటువంటి ఆధారాలు లేని అత్యంత కష్టమైన కేసులను చేదించి అంతరాష్ట్ర ముద్దాయిలు అరెస్ట్ చేసి, దోపిడి కాబడిన వస్తువులను రికవరీ చేసిన న పోలీసు సిబ్బంది సిఐ ముద్దయ్య చారి, ఎస్సైలు అనిల్ కుమార్, ప్రతాప్ రెడ్డి, నరహరి పేట ఐడి పార్టీ సిబ్బందిని ఎస్పీ, డీఎస్పీలు ప్రత్యేకంగా అభినందించారు. వారికి క్యాష్ రివార్డులు అందజేశారు.

# అంగన్వాడీ కార్యకర్త మృతి?

అనంతపురం సిడిపిఓ వేధింపులతో అంగన్వాడీ కార్యకర్త మృతి చెందిందని ఆమెపై అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, అంగన్వాడీలు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు, అనంతపురం జిల్లా కనేకల్ మండలం రచ్చుమర్రి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా లక్ష్మీదేవి పనిచేస్తుంది. సిడిపిఓ ఎల్లమ్మ వేధింపుల వల్ల అనారోగ్య బారిన పడి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆమె మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడిందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు కుటుంబాన్ని పోషించే తన తల్లి మృతి చెందడంతో తమకు దిక్కెవరని కుమారుడు కంటతడి పెట్టాడు. సకాలంలో సెలవులు మంజూరు చేసి ఉంటే తన తల్లి బ్రతికేదన్నారు సిడిపిఓ వేధింపులకు మరో తల్లి బలికాకుండా దీనికి కారణమైన సిడిపిఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు.

### సిడిపిఓ వేధింపులని ఆరోపణ

అనారోగ్యంతో ఉన్న సమయంలో సెలవులు అడిగిన మంజూరు చేయకపోవడం, మానసిక ఒత్తిడికి గురి చేస్తూ ఒక కార్యకర్తను పొట్టన పెట్టుకుందని తోటి అంగన్వాడి కార్యకర్తలు ఆవేదన చెందారు. అంగన్వాడి కార్యకర్త మృతి చెందితే కనీసం కుటుంబాన్ని పరామర్శించలేదని కన్నీరు పెట్టుకున్నారు. తనకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే సెలవులు మంజూరు చేస్తుందన్నారు. ఆమె వేధింపులు శృతిమించాయని సిడిపిఓ వేధింపులు ఆపకపోతే మూకమ్మడిగా రాజీనామాలు చేస్తామని అంగన్వాడీలు హెచ్చరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని తాహసిల్దార్ రజాక్ వలికి బాధిత కుటుంబంతో పాటు అంగన్వాడీలు కలిసి వినతి పత్రం అందజేశారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించాలి



### పోతుల వెంకట్రామిరెడ్డి



కడప విద్యార్థులు తమ చదువు, ఎదుగుదల కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని, తపనను గుర్తించి కష్టపడి ఇష్టంతో చదువుకోవాలని పోతుల చిన్న ఓబుళరెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకులు పోతుల వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 139వ వర్ధంతిని (డిసెంబర్ 12) పురస్కరించుకొని ఈ నెల 6 నుండి 12వ తేదీ వరకు బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తోంది ఇందులో భాగంగా 5వరోజు శనివారం 8,9,10 తరగతుల విద్యార్థులకు 'కథా పూరణం' పోటీని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోతుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒకవేళ చదువు రాకపోయినా బాధపడాల్సిన పని లేదని, పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలో అయినా రాణించి ఉన్నతస్థితి పొందవచ్చని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. ప్రతి ఒక్కరూ చేతనైన మేరకు సమాజానికి ఉపయోగపడేలా జీవించాలన్నారు. తాను పేద రైతుకుటుంబంలో పుట్టానని, చదువుకోకపోయినా సంస్కారం అబ్బిందన్నారు పట్టుదలతో సంఘంలో గొప్ప స్థితిలో ఉండాలనే సంకల్పంతో కృషి చేశానని, తనకు శక్తి ఉన్నంతలో సామాజిక సేవ చేస్తున్నాని తెలిపారు అనంతరం సభాధ్యక్షులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభాసామర్థ్యాలను వెలికితీసేలా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు కథా పూరణం అంశం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగి, భవిష్యత్తులో కథారచయితలుగా రాణిస్తా రన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ పాత్రికేయులు పంతుల పవన్ కుమార్ మాట్లాడుతూ కథలు మనకు తల్లి ఒడిలో ఉన్నప్పటి నుంచే పరిచయమవుతాయన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాదని, కష్టపడి చదువుకునేవారిని నేడు ఎంతోమంది ఉదారహృదయులు ముందుకువచ్చి ఆర్థికంగా సహకరించి ప్రోత్సహిస్తున్నా రన్నారు. మరో విశిష్ట అతిథి, ప్రముఖ కథారచయిత షేక్ షబ్బీర్ మాట్లాడుతూ చూసిన సంఘటనల ను కథలుగా ఎలా మలచవచ్చో తాను రచించిన కథల ద్వారా తెలియజేశారు. కథను ఏవిధంగానైనా పూర్తిచేయవచ్చని, అయితే అది అందరూ నమ్మేవిధంగా ఉండాలన్నారు. గౌరవ అతిథి, వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య పి.చంద్ర ఓబుళ రెడ్డి మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల్లో విద్యార్థులకు చిన్నతనంలో కథలే పాఠ్యాంశాలుగా ఉంటాయని, మన దేశంలో కూడా అలాంటి విద్యావిధానం వస్తే బాగుంటుందని, అప్పుడు విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఇష్టంతో చదువుకోగలు గుతారన్నారు. విద్యార్థులు తరగతి గదిలో ఉన్నప్పుడు ఉపాధ్యాయుడు చెప్పే పాఠాన్ని శ్రద్ధతో వినాలే కానీ అన్యమైన ఆలోచనలు ఉండకూడదన్నారు. మరో గౌరవ అతిథి, జీవ రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో వెనకబడినప్పుడు ఉపాధ్యాయులు దండిస్తారని, అలాంటి దండనను అవమానంగా భావించక పాజిటివ్ దృక్పథాన్ని అలవరచుకొని పట్టుదలతో మరింత శ్రమించి చదివితే తప్పకుండా మంచిస్థితిలో ఉంటారని, అందుకు తానే ఉదాహరణ అని పేర్కొన్నారు. మరో గౌరవ అతిథి, రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా ఎల్.సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు నేడు సాంకేతిక పరిజ్ఞానం ఉన్నంతగా సామాజిక పరిజ్ఞానం ఉండడం లేదని ఒక ఉదాహరణతో తెలిపారు. విద్యార్థులు ఒక తరగతి నుంచి మరో తరగతికి వెళుతున్నప్పుడు అంతకు ముందు చదివిన తరగతుల అంశాలను మరచిపోకుండా వాటిని కూడా నిరంతరం మననంలో ఉంచుకోవాలన్నారు. అనంతరం 8,9,10 తరగతుల విద్యార్థులకు 'కథా పూరణం' పోటీ నిర్వహింపబడిరది. న్యాయనిర్ణేతలుగా ప్రముఖ పాత్రికేయులు పంతుల పవన్ కుమార్, ప్రముఖ కథారచయిత షేక్ షబ్బీర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్, వివేకానంద విద్యానికేతన్, విద్యామందిర్, శాంతినికేతన్, పీస్ ఇస్లామిక్, రాజు పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు 150 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు గా ఆర్.ఈశ్వరయ్య



బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి : ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం లో 8,9,10వ తేదీలలో జరుగు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలుల్లో నంద్యాల జిల్లా,బేతంచెర్ల మండలం,బలపాలపల్లె గ్రామానికి చెందిన ఆర్.ఈశ్వరయ్య 2011సం"లో కమ్యూనిస్టు భావజాలాలూ మెచ్చి,నచ్చి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంలో చేరి వ్యవసాయ కార్మికుల సమస్యలు,ఉపాధి హామీ కూలీల సమస్యలపై నిరంతరం పోరాటాలుచేస్తూ,నిత్యం పోరాడుతూ ప్రభుత్వ అధికారులను నిలదిస్తూ గ్రామ స్థాయి నుండి మండల,జిల్లా స్థాయి వరకు ఎదిగి కర్నూలు జిల్లా లో జరిగిన సంఘం 27వ రాష్ట్ర మహాసభలుల్లో మొట్ట మొదటి సారి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నిక కావడం జరిగింది. మరియు కృష్ణాజిల్లా,చెల్లపల్లిలో జరిగిన రాష్ట్ర 28వ మహాసభలుల్లో కూడా 2వ సారి రాష్ట్ర కమిటి సభ్యుడుగా ఎన్నిక కావడం జరిగింది. 2022,డిశంబర్,8,9,10వ తేదీలలో ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెంలో జరిగిన జరిగిన రాష్ట్ర 29వ మహాసభలో 3వ సారి ముచ్చటగా ఎన్నికైనటువంటి మా నాయకుడుకి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పట్టణమండల కమిటీల అధ్యక్ష,కార్యదర్శిలు ఎన్.హైమావతి,ఇ.అర్జున్,ఎ. నంపూర్ణ,వై.యన్. యలస్వామి,దస్తగిరమ్మ,సుభద్రమ్మ, లక్ష్మీదేవి,రుక్మిణమ్మ,రేష్మ,రమిజాబి,బీబి,మహబూబ్ బీ, మద్దమ్మ,మాధవి లు మూడవ సారి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటికి ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు

# పొందుగల తండాలో అర్ధరాత్రి ఉద్రిక్తత

మైలవరం ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని పొందుగల తండా లో శుక్రవారం అర్థరాత్రి ఉద్రిక్తకర వాతావరణం నెలకొంది. తప్పతాగి మద్యం మత్తులో బానోతు రవి అనే వ్యక్తి హల్చల్ చేసాడు. భర్త ఇంట్లో లేకపోవడంతో ఒక మహిళ ఇంట్లో దూరి అసభ్యంగా ప్రవర్తించబోయాడు. దాంతో మహిళ అత్త కేకలు వేస్తూ బందువులను,ఇరుగు పొరుగును పిలిచింది. బానోతు రవి మద్యం మత్తులో తన బంధువులను ఫోన్ చేసి పిలిపించాడు. ఇరు వర్గాలుగా మారి కర్రలతో, రాళ్ళతో పరస్పర దాడులు చేసుకున్నారు. ఘటనలో ,పలువురికి గాయాలు అయ్యాయి. సమాచారం అందడంతో పోలీసులుఅర్థరాత్రి తండాలో కి వెళ్ళి దాడులను అడ్డుకున్నారు. గాయాలపాలైన వారిని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరస్పర దాడులకు పాల్పడిన వారిలో పలువురని అదుపులోకి తీసుకున్నారు.

## అల్లూరులో ఘర్షణ, ఒకరికి తీవ్ర గాయాలు

నంద్యాల నంద్యాల జిల్లా నందికొట్కూరు మం అల్లూరు లో ఇంటి ముందు స్థలం విషయంలో గొడవ చెలరేగింది. దాంతో ఇరు వర్గాలు గొడ్డల్లు, రోకలి బండల తో కొట్టుకున్నాయి. వివేకానంద గొడ్డలితో దాడి చేయడంతో శ్రీనివసులు తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీనివాసులును నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఇరు వర్గాల ఘర్షణ కు రాజకీయ కారణాలు ఉండొచ్చు అని అనుమానిస్తున్నారు. గాయపడిన వ్యక్తి శ్రీనివాసులు వైసీపీ, నరికిన వ్యక్తి వివేకానంద టీడీపీ కి చెందిన వ్యక్తి గా గుర్తించారు. బ్రాహ్మణ కొట్కూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హోంగార్డు ఆత్మహత్యాయత్నం

ఎమ్మిగనూరు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్లో హోంగార్డ్ ఆత్మహత్యాయత్నం సెల్ఫీ వీడియో కలకలం రేపింది. రక్షక్ వాహనం కు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న చెన్నప్ప గత కొన్ని నెలల క్రితం పొలం కొనుగోలు చేసి అందులో పైప్ లైన్ వేసుకున్నాడు. అయితే పొలం అమ్మిన వ్యక్తి చాకలి పెద్ద వెంకటేష్, అయన అన్నాతమ్ములు కలిసి తిరిగి పొలం మాకు ఇవ్వాలి.

అందులో మీరు వేసిన పైప్ లైన్ ను వెంటనే తొలగించాలంటూ ఒత్తిడి చేశారు. ఈ విషయం పై రాజకీయ నాయకులు కూడా జోక్యం చేసుకొని ఒత్తిడి చేసి విషయాన్నీ స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ చేరింది. ఎస్సై కూడా అవతలి వారికీ వత్తాసు పలకడంతో చెన్నప్ప మనస్తాపంతో సెల్ఫీ వీడియో తీసుకొని పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం పాల్పడ్డాడు. పనిచేస్తున్న స్టేషన్లోనే తనకు అన్యాయం జరిగిందని ఆవేదనతో నేరుగా ఎస్సై రూమ్ కి వెళ్లి కింద పడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే హుటాహుటిన స్టేషన్ సిబ్బంది చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## తాడిపత్రి డీఎస్పీ బాగోతం బయటపెడుతా..

అనంతపురం అనంతపురం జిల్లా తాడిపత్రి డీఎస్పీ చైతన్య పై టీడీపీ దళిత మహిళ కమలమ్మఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్పీ రాసలీలలు తోపాటు ఆయన చేసిన దందాలు అవినీతి అంతా బయటపెడతాను అని కొంకరి కమలమ్మ మీడియా ముందు సవాల్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చెప్పిన మాటలు తూచా తప్పకుండా పాటిస్తారు తాడిపత్రి డీఎస్పీ. ఎమ్మెల్యే కు చదువురాదు అన్నందుకు ఒక దళిత మహిళ ని అని చూడకుండా తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపించాలని చూసారు. న్యాయమే గెలుస్తుంది. కోర్టు న్యాయస్థానము నా రిమాండ్ ను తిరస్కరించింది. .అన్యాయంగా అక్రమ అరెస్టులు చేస్తే న్యాయ దేవత ఉన్నారని గుర్తుపెట్టుకోవాలని ఆమె అన్నారు. ఇది ఎమ్మెల్యే కు డీఎస్పీ కి ఒక చంపనెట్టని కమలమ్మ అన్నారు...

## అరుణా నది పరవళ్లు

తిరుపతి బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుపాన్ కారణంగా తిరుపతి జిల్లా, నారాయణవనం మండలం, సముదాయం గ్రామలో అరుణా నది పరువల్లు తొక్కుతు ఉదృతంగా ప్రవహిస్తోంది. బొబ్బరాజుపాలెం, కన్యకాపురం, ఆదిఆంధ్రవాడ తదితర గ్రామాలకు ఈ మార్గం ద్వారానే ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అరుణానది ఉధృతంగా ప్రవహించడతో రాకపోకల స్తంభించాయి. ప్రమాదకరంగా ఉదృతంగా ప్రవహిస్తున్న అరుణానదిలోకి ప్రజలు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యోగుల నిరసన

తిరుపతి తిరుపతి జిల్లా కలెక్టరేట్ ముందు ఏపీ సిపిఎస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు నిరసన బాట పట్టారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేసారు. చెవుల్లో పూలు పెట్టుకుని తిరుపతి జిల్లా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నిరసన తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీలకు పాత పెన్షన్ ఇస్తూ ఉద్యోగులకు రద్దు చేయడంపై ఫైర్ అయ్యాయరు. సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైంది. పాత పెన్షన్ విధానం అమలు చేయకపోతే ఆత్మహత్యలకు సిద్ధమని అన్నారు. 2023లో ఏడాదంతా నిరసనలు చేపడుతామని అన్నారు.

# ఉద్యోగుల జీతాలను మరిచారా !



**-ధర్నాలో ప్రభుత్వాన్ని నిలదీసిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్.**
**-జోరు వానలో జీతాలక్కై నినాదాల హోరు.**

బద్వేలు ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు ఒకటవ తేదీన చెల్లించాల్సిన జీతభత్యాలను మరిచారా అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ నిలదీశారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం ఉదయం బద్వేల్ లోని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద జోరు వానలో హోరు నినాదాలతో "గొడుగులు" ధరించి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు ఒకటవ తేదీ చెల్లించాల్సిన వేతనాలను 10వ తేదీ దాటినా చెల్లించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులతో పాటు పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దినసరి ఖర్చులతో పాటు ఇంటి అద్దెలు, నిత్యవసర సరుకులు, బ్యాంకు రుణాల కంతులు చెల్లించలేక సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పెన్షనర్లు వైద్య ఖర్చులకు, మందుల కొనుగోలుకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దారుణమన్నారు. ఒకపక్క సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని పలు సమీక్ష సమావేశాల్లో వెల్లడించారని, అలాంటప్పుడు జీతాల చెల్లింపులో తీవ్ర జాప్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగున్నప్పటికీ జీతాలు చెల్లించడం లేదంటే ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడటంలో భాగమా అని ఆయన నిలదీశారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిరంతరం సంక్షేమ పథకాలకు బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ఉద్యోగ,ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకపోవడం ఏంటన్నారు. ఉద్యోగుల జీతభత్యాలు, బకాయిలు అడిగితే ఉద్యోగులు తమకు రెండవ ప్రాధాన్యత అని మంత్రి బొత్స పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రజలలో భాగం కాదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఉద్యోగుల ప్రాధాన్యతలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉండాలనే విషయాన్ని మంత్రి మరచినట్టున్నారని ఆయన ఎద్దేవ చేశారు ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోకపోతే తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత వైఖరిని విడనాడి తక్షణమే జీతాల చెల్లింపులతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.శశిధర్ కుమార్, బద్వేలు మండల అధ్యక్షులు టి.శివ ప్రసాద్, ట్రెజరర్ ఎ.గుర్రయ్య, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి సి.కంచిరెడ్డి, ట్రెజరర్ యం.రామచంద్రయ్య, ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు ఏ.వి.రమణయ్య యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పాలా శ్రీనివాసరెడ్డి, పబ్బతి చక్రపాణి, పి.చంద్రశేఖర్ యాదవ్, ఎస్.దేవానందం, ఎస్.చెన్నయ్య, గౌస్ బాషా, ఎస్.మస్తాన్ వలి, నాయకులు యం.శివకుమార్, టి.వి.సుబ్బారావు, పి.ఆర్థర్, శ్రీనివాసులు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి ఒక్కరూ మానవహక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరుకుంటూ..!












**- తాతిరెడ్డి.తులసిరెడ్డి సీనియర్ న్యాయవాది.**

నంద్యాల డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ శుభాకాంక్షలు,ప్రతి ఒక్కరూ మానవహక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరుకుంటున్నాను. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులుంటాయి. అందులో భాగంగానే, మనుషుల జీవితాలకు తగిన భద్రత కల్పించేందుకు 1948వ సంవత్సరము డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసింది. ఈ ప్రకటన ప్రధాన ఉద్దేశం ప్రతి ఒక్కరూ ఏ విధమైన వివక్ష లేకుండా ప్రశాంతంగా జీవించాలి. జాతి మత రాజకీయ వ్యక్తిగత కారణాలతో ప్రజలు ఇబ్బందులకు గురి కారాదాన్ని ఉద్దేశంతో మానవ హక్కుల ప్రధాన లక్షణాలు. అందులో (1) జాతి వర్ణ లింగ కుల మత రాజకీయ ఇతర కారణాలతో వివక్ష లేని జీవనం గడపాలి (2) చిత్రహింసలు క్రూరత్వం నుంచి బయటపడటం (3) వెట్టి చాకిరి బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ పొందడం (4) నిర్బంధం లేని జీవన విధానం ఉండాలి (5) స్వేచ్ఛగా స్వదేశాల్లో విదేశాలలో పర్యటించే హక్కు ఉండాలి (6) సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు ఉండాలి (7) బలవంతపు పనుల నుండి విముక్తి లభించాలి (8) విద్యా హక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ ఉండాలి (9) బావ ప్రకటన స్వాతంత్రపు హక్కు ఉండాలి (10) ఏ మతనైనా స్వీకరించే హక్కు ఉండాలి×. ×మనదేశంలో మానవ హక్కుల పరిరక్షణ చట్టాన్ని1993 ఆమోదించారు నాటి ప్రధాని దివంగత నేత పీవీ నరసింహారావు గారు 1993 అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ కానీ దీనికి రాజ్యాంగబద్ధత లేదు. ఆ తర్వాత ఈ చట్టాన్ని 2006వ సంవత్సరంలో సవరించి కొన్ని మార్పులు చేశారు. కావున ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన





నంద్యాల :- వైకాపా అధికారం లోకి వచ్చిన అనంతరం కోట్ల రూపాయలు వెచ్చించినంద్యాల లో అభివృద్ధి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా అన్నారు. నంద్యాల నడిగడ్డ 2- 5 వ వార్డుల్లో శనివారం నాడు మున్సిపల్ ఛైర్ పర్సన్ మహాబున్నిసా తో కలసి సుమారు 25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసి రోడ్డు కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమ ంలో మున్సిపల్ డీఈ మదు కుమార్. కౌన్సిలర్లు అరిఫ్. సాదిక్. నమ్మద్. నచివాలయ సిబ్బంది . వైయస్ అర్ సీ పీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో రాణించాలి.

**క్రీడాకారులను అభినందనలు తెలిపిన ప్రముఖ న్యాయవాది శ్రీధర్ రెడ్డి.**

ఆత్మకూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరుగుతున్న 41వ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల జూనియర్ ఖో ఖో పోటీలలో పాల్గొన్న వివిధ జిల్లాల జట్లను పరిచయం చేసుకుని వారికి అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులను ఉద్దేశించే ప్రసంగిస్తూ జిల్లా తరపున ఆడే క్రీడాకారులు బాగా రాణించాలని జాతీయస్థాయిలో ఆడెందుకు కృషి చేయాలని క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొన్న టెక్నికల్ అఫీషియల్స్ కు, వివిధ జిల్లాల సెక్రటరీలకు 30 బ్యాగ్ లు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, జిల్లా కోకో అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ ,కార్యదర్శి ప్రభాకర్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# 1993లో మానవ హక్కుల హై కమిషనర్ ఏర్పాటు.

**-శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధినేత.**

మానవ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి 1993లో మానవ హక్కుల హై కమిషనర్ను ఏర్పాటు చేసిందని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీరామరాజు పేర్కొన్నారు .నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ ప్రాంతంలో ఉన్న గీతామయి వృద్ధుల ఆశ్రమంలో శనివారం మానవ హక్కుల దినోత్సవ వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీరామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైబిల్ తర్వాత ఐక్యరాజ్యసమితి మానవహక్కుల ప్రకటన ఎక్కువ భాషలలోకి అనువాదం అయ్యిందని ప్రముఖ సినీ దర్శకుడు మహేష్ చంద్ పేర్కొన్నారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు బాలాజీ నగర్ లోని గీతామయి వృద్ధుల ఆశ్రమం నందు మానవహక్కుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల రక్షణ కోసం 'ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్' ను 1993లో ఏర్పరిచారని వివరించారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్యసమితి 'విశ్వామానవ హక్కుల ప్రకటన చేసింది. మానవ హక్కులకు సంబంధించి హైకమిషనర్ అధికార సంస్థగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గీతామయి వృద్ధుల ఆశ్రమం అధినేత తమ్మినేని పాండు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు, గౌరవాధ్యక్షులు వై. చంద్రశేఖర్ రెడ్డి, కె.భవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సుకుమార్ మల్టీవర్స్ ప్లాన్.. పుష్ప 2లో మరో హీరో?



సినిమాటిక్ యూనివర్స్ అనేది ఇటీవల కాలంలో చాలా హాట్ టాపిక్ గా మారిపోయింది. కేవలం హాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా వివిధ ఇండస్ట్రీలలో చాలామంది దర్శకులు ఆ తరహా కథలను రెడీ చేసేందుకు ఎంతో ఆసక్తిని చూపిస్తున్నారు. స్టార్ దర్శకులు చిన్నదర్శకులని తేడా లేకుండా ఇప్పుడు కంటెంట్ వర్కౌట్ అయితే అన్ని వర్గాల దర్శకులు కూడా ఈ తరహా కాన్సెప్ట్ ఫాలో అయ్యేందుకు కూడా ఎంతో హార్డ్ వర్క్ చేస్తున్నారు.ఇప్పటికే లోకేష్ కనగరాజ్ మల్టీవర్స్ ప్లాన్ రెడీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇక తెలుగులో అయితే ఇటీవల హిట్ 2 దర్శకుడు శైలేష్ కొలను హిట్టు సినిమా ద్వారా మల్టీపర్స్ ప్లాన్ కు ఒక స్టేజ్ అయితే సెట్ చేసుకున్నాడు. అయితే ఇప్పుడు సుకుమార్ కూడా అదే తరహాలో ప్లాన్ చేస్తున్నట్లుగా మరొక కొత్త టాక్ వినిపిస్తోంది.పుష్ప పార్ట్ 1 సక్సెస్ కావడంతో ప్రస్తుతం పుష్పా సెకండ్ పార్ట్ భారీ స్థాయిలో తెరపైకి తీసుకురాబోతున్నారు. ఈ క్రియేటివ్ దర్శకుడు ఈ కథలోని క్లైమాక్స్ లో మరొక హీరోను రంగంలోకి దింపే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.అందుకోసం రంగస్థలం చిట్టిబాబుని రంగంలోకి దింపే ఛాన్స్ కూడా ఉన్నట్లు కూడా ఒక కొత్త టాక్ వైరల్ గా మారింది. రెండు కూడా 80 90 ల కాలంలో జరిగిన కథలు కాబట్టి వాటికి తగ్గట్టుగానే సుకుమార్ ఈ విధంగా ప్లాన్ చేసి ఉంటాడు అని ఉదాహరణ కూడా వైరల్ గా మారింది.పుష్ప సెకండ్ పార్ట్ తర్వాత రామ్ చరణ్ తో సుకుమార్ మరో సినిమా కూడా చేయాల్సి ఉంది. బహుశా పుష్ప సెకండ్ పార్ట్ నుంచి మళ్లీ చరణ్ చేయబోయే కథను కూడా లింక్ చేసే అవకాశం లేకపోలేదు.తప్పకుండా పుష్ప సెకండ్ పార్ట్ లో ఒక సర్ ఫ్రైజ్ ఉంటుంది అని గతంలోనే హీరోతో పాటు చిత్ర యూనిట్ సభ్యులు కూడా చాలా బలంగా చెప్పారు. కాబట్టి ఇది మల్టీవర్స్ ప్లాన్ అనిపిస్తోంది. ఇది ఎంతవరకు నిజమో తెలియదు కానీ తప్పకుండా నిజమైతే మాత్రం మరొక రేంజ్ లో ఉంటుంది అని చెప్పవచ్చు.

# బాలకృష్ణ సినిమా పై ఫ్యాన్స్ అసంతృప్తి..!



నందమూరి బాలకృష్ణ తన నెక్స్ట్ సినిమా విషయంలో ఫ్యాన్స్ ని కంగారు పెట్టిస్తున్నారు. ప్రస్తుతం వీర సింహారెడ్డి పూర్తి చేసే పనుల్లో ఉన్న బాలయ్య బాబు అది పూర్తి కాకుండానే అనిల్ రావిపుడి మూవీ లైన్ లో పెట్టాడు. గురువారం ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లింది. అనిల్ మార్క్ ఎంటర్టైనర్ తో పాటుగా బాలకృష్ణ మార్క్ మాస్ మూవీగా ఈ సినిమా రాబోతుంది. ఇక ఈ మూవీ తర్వాత బాలకృష్ణ స్వామి రామానుజాచార్య జీవిత కథతో సినిమా తీస్తారని వార్తలు వస్తున్నాయి. ఈమధ్య తెలుగు తెర మీద ఆధ్యాత్మిక కథలను ఎక్కువ ప్రాధాన్యత కనబడుతుంది.అదీగాక ఈమధ్య ఇండియన్ తెర మీద ఆధ్యాత్మిక కథలకు మంచి క్రేజ్ ఏర్పడటంతో అలాంటి సినిమాలు చేయాలని స్టార్స్ ఆసక్తి చూపిస్తున్నారు. అయితే అందరు ఓకే కానీ బాలకృష్ణ రామానుజాచార్య సినిమా అనేసరికి మాత్రం ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉన్నారు.మాస్ హీరో అయిన బాలకృష్ణకు అలాంటి సినిమాలు అసలు సూట్ అవ్వవని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మా బాలయ్య మాస్ సినిమాలు చేసి మమ్మల్ని అలరిస్తే చాలు పెద్ద ప్రయోగాలు ఏవి అవసరం లేదని అంటున్నారు ఫ్యాన్స్.అదీగాక ఆ సినిమా నిర్మాత సి కళ్యాణ్ అనేసరికి ఫ్యాన్స్ లో మరింత కంగారు పడుతున్నారు. ఆయనతో తీసిన సినిమాలన్ని పెద్దగా వర్క్ అవుట్ అవలేదు. అందుకే బాలకృష్ణ ఈ మూవీ ఆలోచనని పక్కన పెట్టేస్తే బెటర్ అని అంటున్నారు. అయితే బాలయ్య ఏదైనా చేయాలని అనుకుంటే మాత్రం అది సాధించే వరకు ఊరుకోడు. మరి ఆయన గట్టిగా ఫిక్స్ అయితే మాత్రం ఫ్యాన్స్ ఎన్ని చెప్పినా సరే పక్కా మూవీ చేస్తాడని చెప్పొచ్చు.అంతకుముందు పాండురంగ మహత్యం అనే ఒక ప్రయత్నాన్ని చేసిన బాలకృష్ణ ఆ సినిమాతో ఎలాంటి ఫలితాన్ని అందుకున్నారో తెలిసిందే. అయితే రామానుజాచార్య జీవిత కథ తీస్తే కచ్చితంగా ఆధ్యాత్మిక ప్రేక్షకులను అలరించేలా చేస్తారట. అయితే ఈ ప్రాజెక్ట్ కి డైరెక్టర్ ఎవరు..? సినిమాలో మిగతా కాస్టింగ్ ఎవరన్నది త్వరలో తెలుస్తుంది.

# అవతార్ 2 సెన్సార్ రిపోర్ట్.. నిడివి ఎంతంటే?

జేమ్స్ కెమెరూన్ అద్భుత సృష్టి అవతార్ 1 సినిమాకు కొనసాగింపుగా ఇప్పుడు సెకండ్ పార్ట్ భారీ స్థాయిలో విడుదలకాబోతున్న విషయం తెలిసిందే. అవతార్ 2: ది వే ఆఫ్ వాటర్ అనే టైటిల్ తో రానున్న ఈ సినిమాపై అంచనాలు అయితే మామూలుగా లేవు. తప్పకుండా ఇండియాలో కూడా ఈ సినిమా భారీ స్థాయిలో సక్సెస్ అవుతుంది అని డిస్ట్రిబ్యూటర్స్ కూడా భారీ స్థాయిలోనే విడుదల చేస్తున్నారు.3ఆ టెక్నాలజీతో ఈసారి మరింత విజువల్ ట్రీట్ అందించే విధంగా ఈ సినిమాను తెరపైకే తీసుకువచ్చినట్లుగా జేమ్స్ కెమెరూన్ వరుస ఇంటర్వ్యూలతో ప్రమోషన్స్ అయితే చేస్తున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ పనులు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో పూర్తయ్యాయి. వరల్డ్ వైడ్ గా అవతార్ 2 సినిమా డిసెంబర్ 16వ తేదీన విడుదల కాబోతోంది. అయితే ఇండియాలో కూడా ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ పనులు పూర్తయ్యాయి.ఈ సినిమా మొత్తంగా 192 నిమిషాల 10 సెకండ్ల నిడివితో వెండితెర పైకి రాబోతోంది. ఒక విధంగా మొదటి పార్ట్ కంటే ఇది చాలా ఎక్కువ అని చెప్పాలి. మూడు గంటలకు పైగా సినిమా కంటెంట్ తో పాటు విజువల్ ఎఫెక్ట్స్ కూడా భారీ స్థాయిలో అబ్బురపరిచే విధంగా ఉంటాయి అని చెప్పవచ్చు.సాధారణంగా హాలీవుడ్ సినిమాల రన్ టైమ్ అయితే ఈ రేంజ్ లో ఉండేది చాలా తక్కువ. కానీ అవతార్ సినిమా చాలా ప్రత్యేకంగా కాబట్టి మూడు గంటలకు పైగా జేమ్స్ కెమెరూన్ వీక్షకులను కట్టిపడేయాలి అని ఫిక్స్ అయ్యాడు.ఇక అవతార్ మొదటి భాగం 162 నిమిషాల నిడివితో వచ్చిన విషయం తెలిసిందే. ఇక అవతార్ 2 సినిమా సక్సెస్ అయితేనే కొనసాగింపుగా పార్ట్ 5 వరకు మరిన్ని కథలు వచ్చే అవకాశం ఉంటుంది అని కూడా జేమ్స్ కెమెరూన్ ఇదివరకే ఒక క్లారిటీ ఇచ్చాడు.ఇక ఇండియాలో కూడా అవతార్ 2 సినిమా భారీ స్థాయిలో బిజినెస్ అయితే చేయబోతోంది. కేవలం తెలుగులోని సినిమా 100 కోట్ల మార్కెట్ డిమాండ్ చేస్తుంది. దీంతో ఇండియా మొత్తంలో సినిమా 500 కోట్ల రేంజ్ లో కలెక్షన్స్ అందుకున్నా కూడా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు అనే విధంగా బాక్సాఫీస్ పండితుల అంచనా వేస్తున్నారు. మరి అవతార్ 2 సినిమా కంటెంట్ పరంగా ఎంతవరకు ఆడియన్స్ కు కనెక్ట్ అవుతుందో చూడాలి.

# బంగ్లా బౌలర్లను ఉతికారేసిన ఇషాన్, కోహ్లి.. టీమిండియా భారీ స్కోరు



బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి రెండు వన్డేల్లో వరుసగా ఓటములు మూటగట్టుకొని సిరీస్ కోల్పోయిన టీమిండియా నామమాత్రమైన చివరి వన్డేలో మాత్రం జూలు విదిల్చింది.కెప్టెన్ రోహిత్ శర్మ స్థానంలో జట్టులోకి వచ్చిన యువ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ తన వన్డే కెరీర్‌లోనే బెస్ట్ ఇన్నింగ్స్ ఆడగా.. వెటరన్ ప్లేయర్ విరాట్ కోహ్లి తన విలువేంటో చూపించాడు. వెరసి టీమిండియా బంగ్లాదేశ్‌తో మూడో వన్డేలో భారీ స్కోరు సాధించింది.ఒక దశలో ఇషాన్ కిషన్, కోహ్లి జోరు చూసి టీమిండియా 450 మార్క్‌ను కచ్చితంగా దాటుతుందనిపించింది. కానీ వీళ్లద్దరు ఔటయ్యాకా స్కోరు నెమ్మదించింది. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో టీమిండియా 8 వికెట్ల నష్టానికి 409 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్(131 బంతుల్లో 210, 24 ఫోర్లు, 10 సిక్సర్లు), విరాట్ కోహ్లి(91 బంతుల్లో 113).. చివర్లో వాషింగ్టన్ సుందర్ 37 పరుగులు చేయడంతో భారత్ 400 పరుగుల మార్క్‌ను అధిగమించింది.ఇక వన్డేల్లో టీమిండియా 418గా ఉంది. 2007 వన్డే ప్రపంచకప్‌లో బెర్ముడాపై భారత్ 418 పరుగులు చేసింది. కొద్దిలో ఆ రికార్డు మిస్ అయింది. ఇక బంగ్లాదేశ్ బౌలర్లలో షకీబ్ అల్ హసన్, ఇబాదత్ హ్సెసెన్, తస్కిన్ అహ్మద్‌లు తలా రెండు వికెట్లు తీయగా.. ముస్తాఫిజుర్ రహ్మాన్, మెహదీ హసన్‌లు చెరొక వికెట్ తీశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190